జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 12-4-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 308 పేజీలు: 4 వెల : రూ.7


# వత్సవలసలో ఖనిజ దోపిడీకి..

# పదేళ్లు!





- ❋దేశాన్ని కుదిపేసిన రూ.1300 కోట్ల స్కాం?
- ❋మోనోజైట్ పేరుతో తవ్విందంతా విదేశాలకు
- ❋ఖనిజాల వెనుక కొండంత మోసం
- ❋దోపిడీకి సజీవ సాక్ష్యం శ్రీకాకుళం తీరం
- ❋విచారణలు, శిక్షలెక్కడ?
- ❋వత్సవలస వేదన... అధికార యంత్రాంగం నిశ్శబ్దం



**శ్రీకాకుళం, ఏప్రిల్ 11 (వార్త):**శ్రీకాకుళం జిల్లా గార మండలం వత్సవలస... ఒకప్పుడు పచ్చని పొలాలతో, ప్రశాంతమైన జీవనంతో కళకళలాడిన ఈ గ్రామం ఇప్పుడు నిశ్శబ్దంగా రోదిస్తోంది. సముద్ర తీరంలో దాగి ఉన్న ఖనిజ సంపద ఇక్కడి నేలను ప్రపంచ పటంలో నిలిపింది. కానీ, అదే సంపద ఇప్పుడు గ్రామస్తుల గుండెల్లో ఆరని గాయాన్ని మిగిల్చింది. బీచ్ శాండ్ మైనింగ్ పేరుతో ఇక్కడ జరిగిన అక్రమాలు చట్టాన్ని సైతం ఛిద్రం చేశాయి. ఐదేళ్ల క్రితం మైనింగ్ కార్యకలాపాలు నిలిచిపోయినా, అప్పటి దోపిడీ తాలూకు చీకటి నీడలు దశాబ్ద కాలం దాటుతున్నా ఇంకా వీడలేదు. న్యాయం కోసం ఎదురుచూస్తున్న గ్రామస్తుల ఆవేదన ఆకాశాన్ని తాకుతోంది. సుమారు 720 హెక్టార్ల విస్తీర్ణంలో వత్సవలస, తోనంగి గ్రామాల భూములు బీచ్ శాండ్ మాఫియా గుప్పిట్లో చిక్కుకున్నాయి. ఈస్ట్ వెస్ట్ సాండ్ మినరల్స్, ట్రైమాక్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ముసుగులో కొందరు పెద్దలు సరిగ్గా దశాబ్దం క్రితం వేల కోట్ల విలువైన ముడి ఖనిజాన్ని అక్రమంగా తవ్వి విదేశాలకు తరలించారు. దీనికి కేవలం రాయల్టీగా ప్రభుత్వానికి రెండు శాతం మాత్రమే చెల్లించి దాదాపు 1300 కోట్ల రూపాయల స్కామ్ చేశారు. 2జీ స్కామ్ కంటే ఇది పెద్ద కుంభకోణం అని అప్పుడు దేశంలో సంచలనంగా మారింది. ఇక్కడ మోసం కళ్లెదుటే కనిపిస్తున్నా, నేటికీ ఒక్క నిందితుడిపై కూడా చర్యల్లేవు. “మా ఊళ్లో ఇల్లు కట్టుకోవడానికి గుప్పెడు ఇసుక తీసుకెళ్తే జైలుకు పంపిస్తారు. కానీ, లక్షల టన్నుల ఖనిజాన్ని ఖాళీ పర్మిట్లతో తరలించిన వారిని మాత్రం ఎందుకు వదిలేశారు?” అని ప్రశ్నిస్తున్నారు బాధితులు. వారి గొంతుల్లో నిస్సహాయత, ఆగ్రహం స్పష్టంగా వినిపిస్తున్నాయి. ఈ అక్రమ మైనింగ్‌పై ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ (ఐబీఎం) మొక్కుబడిగా నోటీసులు జారీ చేసింది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ)లో విచారణ నామమాత్రంగా సాగింది. రాష్ట్ర విజిలెన్స్ విభాగం 2016లోనే విచారణ నివేదికను ప్రభుత్వానికి సమర్పించినా, అది ఎక్కడో ఫైళ్లలో మూలన పడి ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2017లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బీజేపీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్ రాజు ఈ స్కామ్‌ను బాహాటంగా ఎండగట్టారు. “ఇది 2జీ స్కామ్ కంటే పెద్దది” అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దాదాపు రూ. 1300 కోట్ల విలువైన ఖనిజ ఎగుమతుల్లో ప్రభుత్వం వసూలు చేసిన రాయల్టీ కేవలం 2 శాతం మాత్రమేనని ఆయన లెక్కలతో సహా వివరించారు. ముళ్లపూడికి చెందిన పెద్దల అండదండలతోనే ఈ అక్రమ దందా ప్రభుత్వ వ్యవస్థను దాటిపోయిందని ఆయన ఆరోపించారు. ఏకంగా 93 కంపెనీల పేరుతో 40 దేశాలకు ఖనిజాన్ని తరలించారని ఆయన వెల్లడించడం అప్పట్లో పెను దుమారం రేపింది.

**తాజాగా ఇద్దరు అధికారులపై చర్యలకు దర్యాప్తు అధికారి నియామకం:**

ప్రభుత్వం నామమాత్రంగా గనులు భూగర్భ శాఖలో అప్పటి అసిస్టెంట్ డైరెక్టర్ కె.ఎల్.వి. ప్రసాద్, అసిస్టెంట్ జియోలజిస్ట్ ఆర్. తమ్మునాయుడులపై విచారణకు ఆదేశించింది. కానీ, ఈ విచారణ ఒక ప్రహసనంగా మారింది. సంవత్సరాలు గడుస్తున్నా, నివేదికలు సమర్పించినా, నేటికీ ఒక్క అధికారిపై కూడా చర్య తీసుకోలేదు. దీంతో, విచారణలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయా? అనే అనుమానం బలపడుతోంది. బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం వెనుక బలమైన కారణాలు ఉన్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి.


GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT
Public Services – Mines & Geology – V&E Report No.17, dt:11.03.2016 – Certain irregularities in conducting mining operations in Mining Lease for Beach Sand Minerals over an extent of 7.20 Sq.Kms, in different Sy.Nos in Vastavalasa & Thonangi Villages, Gara Mandal, Srikakulam District held by M/s East West Mineral Sands Pvt. Ltd., - Revised recommendations of V&E Dept - Article of Charges framed - WSD submitted - Appointment of Presenting Officer - Orders - Issued.

INDUSTRIES AND COMMERCE (VIG) DEPARTMENT

G.O.RT.No. 64 Dated: 10-04-2025
Read the following:

1. From the GA (V&E) Dept., Vigilance report No.17 (C.No.888/ V&E/NR/2014), dt.11.03.2016 & 21.03.2019.
2. From the DM&G, Lr. No.29489/F-Vg/2016, dt:26.12.2023.
3. G.O.Rt.Nos.27, 28 & 29, Ind & Com (Vig) Dept., dt.13.02.2024.
4. From the C&D, M&G, Vijayawada, lr.No.294189/L1/VIG/2016, dt.19.02.2025.

****

ORDER:

Whereas, an inquiry under rule 20 of the A.P.C.S (CC&A) Rules, 1991 is being held against Sri K.L.V Prasad, the then ADM&G, Srikakulam and Sri R.Thammunaidu, the then Asst Geologist, O/o ADM&G, Srikakulam for the irregularities committed in allowing mining operations and issuing transit permits to M/s East West Mineral Sands Private Limited (M/s Trimex Industries Ltd) for transportation of Beach sand minerals from the disputed area of 387.72 acres of Vatsavalasa village of Gara Mandal, Srikakulam District.

2. And whereas, it is considered that a Presenting Officer should be appointed to present the case on behalf of the disciplinary authority in support of the Article of charges.

3. Now, therefore, the disciplinary authority in exercise of the powers conferred by clause (c) sub rule 5 of rule 20 of the said Rules, hereby appoints Sri C.Mohan Rao, Deputy Director of Mines and Geology, Srikakulam as the Presenting officer.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

PRAVIN KUMAR
SECRETARY TO GOVERNMENT

To
Sri C. Mohan Rao, Deputy Director of Mines and Geology, Srikakulam (through the Commissioner & Director of Mines and Geology, Ibrahimpatnam, Vijayawada).

వత్సవలస ప్రజల గుండెల్లో బాధ అణువణువునా నిండి ఉంది. మైనింగ్ ఆగిపోయినా, ఫ్యాక్టరీ కోసం తమ భూములు కోల్పోయిన దుఃఖం, జీవనోపాధి లేని నిస్సహాయత వారిని వెంటాడుతూనే ఉన్నాయి. పునరావాసం లేదు, పరిహారం లేదు. తమ భూమిని నమ్ముకుని జీవించిన రైతులు ఇప్పుడు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. “మా భూములకు ఎప్పుడు న్యాయం జరుగుతుంది?” అని వారు వేదనగా ప్రశ్నిస్తున్నారు. వారి కళ్లల్లో నిరాశ, ఆవేదన స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వం ఇకనైనా కళ్లు తెరిచి, ఈ అక్రమ మైనింగ్‌కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. కేవలం విచారణలతో కాలయాపన చేయకుండా, బాధితులకు న్యాయం చేకూర్చాలి. వత్సవలస ప్రజల ఆర్తనాదాలు ప్రభుత్వానికి వినిపించకపోతే, చట్టం కేవలం కాగితాలకే పరిమితమవుతుంది, దోపిడీదారులకు స్వర్గధామంలా మారుతుంది. ఈ నిద్రలేని నిధుల వెనుక దాగున్న నిజాలను వెలికితీసి, చర్యలేని చట్టానికి చురకలు అంటించాల్సిన సమయం ఆసన్నమైంది. లేదంటే, వత్సవలస నేల ఎప్పటికీ అన్యాయపు రక్తపు మరకలతోనే ఉండిపోతుంది.











జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక





## అసంఘటిత రంగ కార్మికులూ ఈ శ్రమ్ పోర్టల్‌లో 17లోగా నమోదు చేసుకోండి

**శ్రీకాకుళం, ఏప్రిల్ 11(వార్త):** కార్మికులను ఈ శ్రమ్ పోర్టల్‌లో ఈ నెల 17 వరకు ఉచిత నమోదు చేస్తామని కార్మిక శాఖ ఉప కమిషనర్ కె.అజయ్ కార్తికేయ తెలిపారు. ఈ పోర్టల్‌లో నమోదుకు జొమాటో, ఊబర్, ఓలా, బ్లింకిట్, అమెజాన్, స్విగ్గీ, ర్యాపిడో, ఫ్లిప్‌కార్ట్ లాంటి సంస్థల్లో కార్మికులుగా పని చేసే వారు 18 నుంచి 59 ఏళ్ల మధ్య వారు అర్హులన్నారు. ఈ పథకంలో చేరిన వారికి కేంద్ర ప్రభుత్వం వారితో గుర్తింపు కార్డు ఆన్‌లైన్ ద్వారా వెంటనే జారీ చేస్తారని తెలిపారు. ఈ కార్డు పొందిన వారు ప్రమాదంలో మృతి చెందితే ఆ కుటుంబానికి రూ.2 లక్షలు, పూర్తి అంగవైకల్యం సంభవిస్తే రూ.లక్ష అందిస్తారన్నారు. వీరికి ఆరోగ్య బీమా కింద రూ.5లక్షల వరకు ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్యం అందించనున్నట్లు తెలిపారు. ఈ పథకాన్ని జిల్లాలోని అసంఘటిత రంగ కార్మికులందరూ వినియో గించుకోవాలని కోరారు. ఏమైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 14434కు గానీ, సమీప కార్మిక శాఖ కార్యాలయము నందు గాని సంప్రదించాలని సూచించారు.

# సిక్కోలు రూపు రేఖలు మారుస్తా

**-జిల్లాలో సివిల్ స్టడీస్ సర్కిల్ ఏర్పాటుకు కృషి**

**-మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**-బీసీ భవన్ ప్రారంభం**

**-పూలేకు ఘనంగా నివాళులు**



**శ్రీకాకుళం, ఏప్రిల్ 11(వార్త):** జిల్లా కేంద్రం రూపు రేఖలు మారుస్తానని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన పొన్నాడ బ్రిడ్జి వద్ద ఉన్న పూలే విగ్రహానికి జయంతోత్సవం సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్, బీసీ సంఘం నాయకులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వాంబే కాలనీ వద్ద రూ.5 కోట్లతో నిర్మించిన బీసీ సంక్షేమ భవన సముదాయాన్ని అచ్చెన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే 199వ జయంతోత్సవాన ఈ భవన సముదాయాన్ని ప్రారంభించడం ఒక గొప్ప శుభపరిణామన్నారు. తాను మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ప్రతీ శాఖలో శాశ్వత పనులు, ప్రజలకు ఉపయుక్తమైన పనులు చేపట్టినట్లు వివరించారు. ఈ భవన సముదాయంలో సివిల్ స్టడీసర్కిల్ ఏర్పాటుకు సంబంధించిన మంత్రితో మాట్లాడుతానన్నారు. నిర్వహణ ఔట్‌సోర్సింగ్‌కు ఇవ్వమని కలెక్టర్‌కు సూచించారు. బీసీల కోసం అమలు చేసే పథకాలను సద్వినియోగం చేసు కోవాలని ఆయన కోరారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం కాంస్య విగ్రహాన్ని ఈ నెల 14న ప్రారంభిస్తామన్నారు. మార్కెట్ రూపు రేఖలు మారుస్తామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని అధునాతన సౌకర్యాలతో నిర్మిస్తామన్నారు. పి-4 ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు సహకరించాలని కోరారు. జిల్లా అన్ని జిల్లాలతో పోటీ పడాలని, అందరూ తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ బీసీ భవన సముదాయాలకు శంకుస్థాపన చేసిన మంత్రే ప్రారంభించారన్నారు. బీసీ సంక్షేమ శాఖకు ఇది గొప్ప ఆస్తి అన్నారు. దీనిని జాగ్రత్తగా సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వచ్చిన వెంటనే భవన నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. కార్పొరేట్ కళ్యాణ మండపాలకు దీటుగా బీసీల భవనం నిర్మించినట్లు పేర్కొన్నారు. పూలే సామాజిక న్యాయం కోసం పోరాడిన మహాత్ముడని కొనియాడారు. నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ పూలే మహిళలకు ఒక ప్రత్యేక పాఠశాలను పూణేలో ఏర్పాటు చేశారన్నారు. ఆర్డీఓ కె.సాయిప్రత్యూష, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్మన్ పైడిశెట్టి జయంతి, కాళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణమూర్తినాయుడు తదితరులు పాల్గొన్నారు.

**ఆస్తుల పంపిణీ చేసిన మంత్రి**

458 మంది లబ్ధిదారులకు రూ.8,50,05,000ల చెక్కును మంత్రి అందజేశారు. బీసీ స్వయం ఉపాధి పథకం కింద 435 మందికి రూ.8,05,05,000లు, జనరిక్ మెడికల్ షాపులకు రూ.8 లక్షలు, మేదర, కుమ్మరి/శాలివాహన ఒకరికి లక్ష రూపాయలు, కాపు (తెలగ, బలిజ, ఒంటరి) 21 మందికి 36 లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందజేశారు. బీసీ సంక్షేమ శాఖ అధికారి అనూరాధ, బీసీ కార్పొరేషన్ ఈడీ గడ్డెమ్మ, తహసీల్దార్ గణపతిరావు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పీఎంజే బాబు, బీసీ, ఎస్సీ, మైనార్టీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రుణ ప్రణాళికలు తయారు చేయాలి

**మందస, ఏప్రిల్ 11 (వార్త):** మహిళ స్వయం శక్తి సంఘ సభ్యులకు గ్రామ గ్రామాన వార్షిక క్రెడిట్, లైవ్లీ హుడ్ ప్లాన్ ఎన్యుమరేటర్లు ఖచ్చితంగా తయారు చేయాలని ఉన్నతి జిల్లా డీపీఎం, మందస ప్రత్యేక అధికారి శ్రీధర్ తెలిపారు. మండల ఏపీఎం పైడి కూర్మారావు ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో వెలుగు టీం ద్వారా జరిగే క్రెడిట్ ప్లాన్ సర్వే కార్యక్రమాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. అంబుగాం, లోహరిబంద, రట్టి, బాలిగాం తదితర గ్రామాలలో సంఘాల పుస్తక నిర్వహణను పరిశీలించారు. మెరుగైన పుస్తక నిర్వహణ కోసం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ మంగమ్మ, సంబంధిత వీఓఏలు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

## నేడు పని చేయనున్న రిజిస్ట్రేషన్ కార్యాలయాలు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 11(వార్త):** ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రెండవ శనివారం ఉదయం 11 నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకు జిల్లాలోని అన్ని రిజిస్ట్రార్ కార్యాలయాలు పని చేయనున్నాయి. ఈ మేరకు జిల్లా రిజిస్ట్రార్ ఎ.నాగలక్ష్మి, శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలు రిజిస్ట్రేషన్‌తో సహా అన్నీ సేవలు పొందవచ్చున్నారు.

## ఓపెన్ ఫారం నిర్వహణపై సమీక్ష



**పలాస, ఏప్రిల్ 11(వార్త):** పలాసమున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విభాగమునకు సంభందించి కమీషనర్ నడిపేనా రామారావు శుక్రవారం ఓపెన్ ఫారం నిర్వహించారు. టౌన్ ప్లానింగ్ విభాగం సంబంధించి బిల్డింగ్ ప్లాన్లు, ఎల్ఆర్ఎస్, బిపిఎస్, అడ్వర్టైజ్మెంట్ టాక్స్, ఎంక్ రోజ్మెంట్ టాక్స్ లు కలెక్షన్ పై సమీక్షించారు . ఈ సమీక్ష లో ప్లానింగ్ సెక్రటరీలు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రిమ్స్ డైట్ సెంటర్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

**-ఆసుపత్రిలో నాణ్యమైన ఆహారం సరఫరా చేయాలి**

**-జిల్లా ఫుడ్ కంట్రోల్ అధికారి కె.వెంకటరత్నం**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 11(వార్త):** ఆసుపత్రిలో పేషెంట్లకు నాణ్యమైన ఆహారం సరఫరా చేయాలని కాంట్రాక్టరుకు జిల్లా ఫుడ్ కంట్రోల్ అధికారి కె.వెంకటరత్నం ఆదేశించారు. కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, అమరావతి ఆదేశాల మేరకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పేషెంట్లకు సరఫరా చేసే ఆహారాన్ని శుక్రవారం ఆయన ఆసుపత్రి డైటీషియన్ సమక్షంలో పరిశీలించారు. ఆహారం సరఫరాకు లైసెన్సు పొందాలని సూచించారు. ఆహారం తయారీ ప్రాంతం పరిశుభ్రంగా ఉండాలని స్పష్టం చేశారు. ఆహారం తయారు చేసే వారు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. లేనియెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆహారం నాణ్యత పెంచాలని నోటీసు జారీ చేశారు. ఈ పరిశీలనలో ఫుడ్ సేఫ్టీ అధికారి లక్ష్మి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# త్వరితగతిన అంబేద్కర్ కాంస్య విగ్రహం పనులు పూర్తి చేయాలి

**-పనులు పరిశీలించిన కలెక్టర్ స్వప్నిల్ దినకర్**

**-నూతన పీఠం నిర్మాణం, ఇతరత్ర పనులపై ఆరా**

**-మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు,**

**కాంట్రాక్టర్‌కు పలు సూచనలు**



**శ్రీకాకుళం, ఏప్రిల్ 11(వార్త):** శ్రీకాకుళం అంబేద్కర్ జంక్షన్‌లో చేపట్టిన అంబేద్కర్ కాంస్య విగ్రహం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. ఈ పనులను శుక్రవారం ఆయన జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీవో సాయిప్రత్యూషతో కలిసి పరిశీలించారు. జరగాల్సిన పనుల కోసం ఆరా తీశారు. దళిత సంఘాల జేఏసీ నేతలు తైక్వాండో శ్రీను, కంఠ వేణు, రమణ మాదిగ, బోసు మన్మథరావు మాదిగ తదితరులతో మాట్లాడారు. వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. జంక్షన్ మధ్యలో ఉండే వైర్లు, స్తంభాలను తొలగించాలని ఆదేశించారు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో పాటు కాంట్రాక్టర్‌కి పలు సూచనలు చేఆరు. ఈ నెల 13 నాటికి పనులన్నీ పూర్తి కావాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఎంఈ, హెల్త్ ఆఫీసర్, దళిత నాయకులు పురుషోత్తం రాంబాబు, పెయ్యల చంటి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి అచ్చెన్న

**సంతబొమ్మాళి, ఏప్రిల్ 11(వార్త):** నౌపడ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కర్రి కృష్ణవేణి విష్ణుమూర్తి కుమారుడు కర్రి నాగిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని కుటుంబాన్ని ఓదార్చారు. నాగిరెడ్డి పిల్లల ఉన్నత చదువులకు సహకరిస్తానని భరోసా కల్పించారు. మంత్రితో పాటు కూటమి నాయకులు కింజరాపు హరిప్రసాద్, కణితి కిరణ్ ఎల్ ఎల్ నాయుడు, జీరు భీమారావు, అట్టాడ రాంప్రసాద్, రెడ్డి అప్పన్న తదితరులు ఉన్నారు. అంతకుముందు చిన్న మర్రిపాడు వద్ద చిన్న మర్రిపాడు బూరగాం రోడ్డు పనులకు మంత్రి అచ్చెన్నాయుడు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో పోలాకి వెంకటాపురం డి ఎన్ పి రోడ్డుకు టెండర్ కి పిలిచి శంకుస్థాపన చేస్తామన్నారు. అలాగే గత ప్రభుత్వంలో వరదలు చనిపోయిన మహిళలకు తక్షణమే పింఛన్ మంజూరు చేస్తామన్నారు.



# చట్ట పరిధిలో విచారణ చేసి పరిష్కరించేందుకు కృషి

**- ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్లో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ**

**-ప్రజలకు మరింత అందుబాటులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక**

**-కాశీబుగ్గ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**-జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి**

**పలాస, ఏప్రిల్ 11(వార్త):** కాశీబుగ్గ పరిసర ప్రాంతాల ప్రజలు వారి సమస్యలు తెలిపేందుకు సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రంగా పోలీసు కార్యాలయానికి రావడం కష్టతరము,వ్యయప్రయాసలు, ఖర్చుతో పని అని భావించిన జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషనులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ,పరిష్కార కార్యక్రమం నిర్వహించి ప్రజలు నుంచి అర్జీలు స్వీకరించడం జరగుతుంది. శుక్రవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన ప్రజా పిర్యాదులు స్వీకరణ కార్యక్రమంలో ప్రజల నుండి 12 వినతలు స్వీకరించడం జరిగింది. ఆయా ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. కాశీబుగ్గ, పలాస పరిసర ప్రాంత ప్రజలు కొరకు శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) నందు వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు. తక్షణమే ఆయా ఫిర్యాదులను గూర్చి సంబంధిత పోలీస్ అధికారులకు తెలిపి చట్ట ప్రకారం విచారణ జరిపి త్వరితగతిన పరిష్కారం అందించాలని ఆదేశించారు. కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సివిల్, కుటుంబ కలహాలు, మిస్సింగ్, ఇతరత్రా అంశాలపై మెత్తానికి 12 ఫిర్యాదులు అందాయి. ఎస్పీతోపాటు డిఎస్పి వెంకట




అప్పారావు, కాశీబుగ్గ సిఐ సూరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## సింహాద్రి కుటుంబానికి సీదిరి పరామర్శ

**మందస, ఏప్రిల్ 11(వార్త):**అంబుగాం పంచాయతీ లింబుగాం గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు బతకల సింహాద్రి ఇటీవల మరణించారు. ఆయన కుటుంబ సభ్యులను మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు శుక్రవారం పరామర్శించారు. సింహాద్రి మరణం తీరణలోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, సర్పంచ్ ప్రతినిధి తిరునగరి సవరయ్య, మండల అధ్యక్షుడు దల్లి జానకిరావురెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## పలాసను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలి

**పలాస, ఏప్రిల్ 11(వార్త):** విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి మున్సిపల్ కమిషనర్ల వర్క్ షాప్ లో వచ్చిన సూచనల మేరకు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సూచనలను దృష్టిలో పెట్టుకొని శుక్రవారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలోని అన్ని వార్డు సచివాలయాల సిబ్బందితో నోడల్ ఆఫీసర్స్ తో సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం తీసుకున్న అన్ని నిర్ణయాలను సచివాలయ సిబ్బందికి వివరంగా పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు వివరిస్తూ మున్సిపాలిటీని ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఆదాయం వచ్చే ప్రణాళికలను మనకు మనమే రచించుకొని డిపార్ట్మెంట్ వారీగా ఆదాయాలను పెంచుకోవాలని, తద్వారా మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలను చేసుకోవాలని, అదే రకంగా టాక్స్ కలెక్షన్స్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ వీటన్నిటిని కూడా పరిగణలోకి తీసుకొని ప్రణాళికను రచించు కోవాలని చెప్పారు. అదేవిధంగా సర్వేల పరంగా చూస్తే ఏ సర్వేల్లో పెండెన్సీ ఉందో పెండింగ్ పూర్తి చేసి అన్ని సర్వేలను పూర్తి చేయాలని చెప్పారు. అదే రకంగా మున్సిపాలిటీలో ప్రాథమికంగా అవసరాలైన శానిటేషన్, వాటర్ సప్లై, లైటింగ్, రోడ్స్ రిపేర్, కొత్త కాలువల నిర్మాణం కొరకు ప్రణాళికలను రచించి పురపాలక సంఘాన్ని అభివృద్ధి పదంలోకి తీసుకువెళ్లాలని కమిషనర్ వారు సూచించారు. ఈ సమావేశంలో కార్యాలయం మేనేజర్ ప్రభాకర్‌రావు, నోడల్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం



**గార, ఏప్రిల్11(వార్త):** గ్రామీణ ప్రాంతాల్లో పేరుకుపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టినట్లు ఎం ఎల్ ఏ గోండు శంకర్ అన్నారు. ఈ మేరకు ఆయన మండలంలోని బంధరువానిపెట లో శుక్రవారం పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పర్యటించి పరిసరాలు పరిశుభ్రత, గ్రామంలో తాగునీటి సరఫరా, విద్యుత్ దీపాలు వంటి మౌలిక సదుపాయల కల్పన వంటి విషయాలపై ఆరా తీశారు. అలాగే ప్రజల జీవనప్రమాణస్థాయి పెంపొదించుటకు తీసుకోవలిసిన చర్యలుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. 15గంటలపాటు గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం జరుగుతుందని ఏవైనా దీర్ఘాకాలికంగా పరిస్కారంకాని సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన గ్రామస్థులుకు పిలుపునిచ్చారు. సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకొనిన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మండలంలోని తెదేపా నాయకులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార వారోత్సవాలు

**సంతబొమ్మాళి, ఏప్రిల్11(వార్త):** మండలంలో నౌపడ అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్వాడ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల డాక్టరు ప్రవీణ్ కుమార్ గర్భిణీలకు వారి కుటుంబాలకు పోషకాహారం, న్యూట్రిషియన్ ఆహారం పౌష్టికాహారం విలువ చేసే ఆహార భద్రత పలు విషయాలు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు గుడ్లు, పాలు, ఆకుకూరలు, మొలకెత్తిన విత్తనాలు, మునగాకు తీసుకోవాలని అన్నారు. ప్రత్యేకంగా పౌష్టిక ఆహార పదార్థాలతో ముగ్గులు వంటివి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు భారతి, జయ, సత్యవతి, పరమేశ్వరి ,గౌతమి, రత్నమాల, సుశీల , వైద్య సిబ్బంది ఆశలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో ఎక్సైజ్ శాఖ దాడులు

**-7000 లీటర్ల బెల్లం ఊటలు ధ్వంసం**

**మందస, ఏప్రిల్ 11(వార్త):** మందస మండలానికి ఎగువ భాగంలో ఉన్న మహేంద్రగిరుల్లో ఉన్న గిరిజన గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన 132 మంది అధికారులు, సిబ్బంది శుక్రవారం ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఒడిశాలోని పొట్కాసింగిలో 400లీటర్ల బెల్లం ఊటలు, 250 లీటర్ల నాటు సారా, పురుషోత్తపురంలో 1800, 60 లీటర్లు, గొంగాపూర్ లో 3800 లీటర్ల బెల్లం ఊటలను ధ్వంసం చేశారు. జిల్లాకు చెందిన సుమారు 52 మంది అధికారులు, సిబ్బందితో పాటు ఒడిశాకు చెందిన సబ్ డివిజనల్ పోలీసు అధికారులు, డిప్యూటీ సూపరింటెండెంట్, అడిషనల్ తహసీల్దార్, సిబ్బందితో కలిపి మొత్తం 80 మంది ఈ ఆపరేషన్ చేపట్టారు. ఏఓబీలో మొత్తం 132 మంది అధికారులు, సిబ్బందితో దాడులు జరగడం ఇదే ప్రథమం కాగా, మొత్తం 7000 లీటర్ల ఎఫ్‌జే వాష్, 310 లీటర్ల



నాటుసారాను ధ్వంసం చేశారు. నాటుసారా తయారీకి వినియోగించే సామగ్రిని కూడా స్వాధీన పరుచుకున్నారు. రెండు రాష్ట్రాలకు చెందిన అధికారులు, సిబ్బంది సంయుక్తంగా దాడులు నిర్వహించ డంతోనే ఆపరేషన్ విజయవంతమైందని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖాధికారులు తెలిపారు.

## బూరవెల్లి, అంబళ్లవలసల్లో 'పల్లెకుపోదాం'

**-ఆ గ్రామాలను సందర్శించిన బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు బిర్లంగి ఉమా మహేశ్వరరావు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గొలివి కరుణాకరరావు**

**గార, ఏప్రిల్ 11(వార్త):** గాంవ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరావు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గొలివి కరుణాకర్ గార మండలం బూరవెల్లి, అంబళ్లవలస గ్రామాలను శుక్రవారం వేర్వేరుగా సందర్శించారు. ఉదయం 9 గంటలకు స్థానిక పాఠశాలను పరిశీ లించారు. ఉపాధ్యాయులు చక్కగా నిర్వహిస్తున్న తీరును చూసి వారిని అభినందించారు. అక్కడి ఆవరణలో స్థానిక నాయకులుతో కలిసి స్వచ్ఛతా కార్యక్రమం చేపట్టారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి బాలలతో మాట్లాడారు. అనంతరం గ్రామంలో స్థానిక బూత్ కమిటీ సభ్యులతో చర్చించి, పార్టీ సంస్థాగత అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికంగా ఉన్న చారిత్రక నరసింహ



స్వామి వారి దేవాలయం సందర్శించారు. అనంతరం అంబళ్లవలస గ్రామం సందర్శించారు. అక్కడి అంగన్‌వాడీ కేంద్రం పరిశీలించారు. స్థానిక రామాలయంలో కాసేపు గడిపారు.అనంతరం స్థానిక కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పండి యోగేశ్వర రావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మల్ల అబ్బాయినాయుడు, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుడేటి శ్రీను, మైలపల్లి పాపారావు, అప్పారావు, నారాయణ సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.



## యంత్రసేవా కేంద్రాలను వినియోగించుకోవాలి

**మెళియాపుట్టి, ఏప్రిల్ 11(వార్త):** రైతులు వ్యవసాయ యంత్ర పరికరాలను అద్దె ప్రాతిపదికన పొందుటకు రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు లింగాల వెంకట మధుబాబు అన్నారు. కోసమాల, వసుందర, దీనబంధపురం, రామచంద్రపురం తదితర వ్యవసాయ యంత్ర సేవా కేంద్రాలను శుక్రవారం ఆయన వ్యవసాయధికారి ఎస్. దానకర్ణుడుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ రైతు సేవ కేంద్రాలకి ప్రభుత్వం నుంచి రాయితీపై వచ్చిన యంత్ర పరికరాలను సిహెచ్సి గ్రూప్ సభ్యులతో మాట్లాడి అద్దె ప్రాతిపదికన వినియోగించుకోవచ్చునన్నారు. రైతులతో అనేక అంశాలను మాట్లాడారు. గ్రామ వ్యవసాయ సహాయకులు నరేంద్ర, యమునా, మనీషా త్రినాథ్, సీహెచ్‌సీ గ్రూపు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## విప్లవ పోరాటాల చరిత్రలో చిరస్మరణీయుడు పైల

**పలాస, ఏప్రిల్ 11(వార్త):** విప్లవ పోరాటాలకు నిత్య చలనశీలి కామ్రేడ్ పైలా వాసుదేవరావు పైలా 15వ వర్ధంతి సందర్భంగా రిట్టపాడులో న్యూడెమోక్రసీ ఘన నివాళులర్పించారు. వర్తమాన భవిష్యత్ విప్లవ పోరాటాలకు నిత్య చలనశీలతను రగిలించే పోరాట తెగువను అందించిన విప్లవ పోరాట యోధుడు, తాను అమరత్వం చెందేనాటికి సిపిఐ ( యం -యల్ ) న్యూడెమోక్రసీ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు పైలా వాసుదేవరావు విప్లవ పోరాటాల చరిత్రలో చిరస్మరణీయుడని న్యూడెమోక్రసీ పార్టీ శ్రీకాకుళం జిల్లా కమిటీ కార్యదర్శి తాండ్ర ప్రకాశరావు అన్నారు. శుక్రవారం పైలా 15వ వర్ధంతి సందర్భంగా వజ్రపుకొత్తూరు మండలం రిట్టపాడులోని పైలా స్మారక స్తూపం వద్ద పార్టీ శ్రేణులు, పైలా కుటుంబ సభ్యులు, పలు ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పైలాకు ఘన నివాళులు అర్పించిన తర్వాత ప్రకాశరావు మాట్లాడారు. తొలుత ఆయన న్యూడెమోక్రసీ జెండాను ఎగురవేసి, పైలా స్తూపంపైన పూలమాలను వేసిన తర్వాత అందరూ రెండు నిమిషాలపాటు మౌనాన్ని పాటించి. జోహార్ కామ్రేడ్ పైలా వాసుదేవరావు అంటూ నినదిస్తూ నివాళులు అర్పించారు. ఆతర్వాత తాండ్ర ప్రకాశరావు మాట్లాడుతూ భారతదేశ విముక్తికి సాయుధ పోరాటమే సరైన మార్గమని చాటిచెప్పి అందుకు అవసరమైన సమరశీల ప్రతిఘటనా పోరాటాలను నిర్మించడం తక్షణ కర్తవ్యమని కామ్రేడ్




పైలా చాటి చెప్పారని, జీవితమంతా నిబద్ధతతో కూడిన పోరాటంతోనే తన తుది శ్వాసను విడిచారని అన్నారు. నూతన ప్రజాస్వామిక విప్లవ కర్తవ్యాల్లో భాగంగా పైలా చూపిన బాటలోనే వ్యవసాయక విప్లవ కర్తవ్యాలను నిర్వర్తించడమే పైలాకు మనమిచ్చే నిజమైన నివాళి అవుతుందని ప్రకాశ్ అన్నారు. ఏప్రిల్ 13 ఆదివారం ఉదయం 10గంటలకు పలాస లో న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పైలా స్మారక సభ జరుగుతుందని, ప్రజలంతా పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు, పీడీయస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.వినోద్, ఏ ఐ కె యం యస్ జిల్లా నాయకులు గొరకల బాలకృష్ణ, పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, పలు ప్రజా సంఘాల నాయకులు ఆర్. మాధవరావు, టి.మల్లేశ్వరావు, ఎస్.రామారావు, పాపయ్య, అప్పయ్య, గోపి, జానకమ్మ, తాతారావు, పైలా కుటుంబ సభ్యులు రామారావు, కృష్ణప్రసాద్, ప్రసాద్, అప్పారావు, జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు. అరుణోదయ కళాకారుల విప్లవ గీయాలతో నివాళులు అర్పించారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక



# సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలి

**పలాస, ఏప్రిల్ 11(వార్త):** సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని పలాస మున్సిపల్ కమిషనర్ నరిపేన రామారావు అన్నారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో ప్రస్తుతం జరుగుతున్న హౌస్ హెూల్డ్ జియో ట్యాగింగ్ సర్వే, వర్క్ ఫ్రం హెూం సర్వే, చిల్డ్రన్ విత్ ఆధార్ సర్వే, డెత్ ఆడిట్ రి-వెరిఫికేషన్ సర్వే, పిజిఆర్ఎస్ తంబులు, సర్వే, ఈ - కేవైసీల ప్రగతి పై పురపాలక సంఘంలో గల అన్ని సచివాలయంల అందరు కార్యదర్శులతోను కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ సమావేశంలో ప్రస్తుతము జరుగుచున్న అన్ని సర్వేలను త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. ఈ సర్వేలలో ఎవరైనా కార్యదర్శులు అలసత్వం వహించినట్లైనా శాఖాపరమైన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఈ కార్యాలయము మేనేజర్ ప్రభాకర్ రావు, 16 సచివాలయంల నోడల్ అధికారులు,16 సచివాలయంల అందరు కార్యదర్శులు కూడా పాల్గొన్నారు.



**ఎచ్చెర్ల, ఏప్రిల్ 11 (వార్త):** ఎచ్చెర్లలోని రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వ విద్యాలయంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్జీయూకేటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బాలాజీ మాట్లాడుతూ పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది అని కొనియాడారు.

పరి పాలన అధికారి ముని రామకృష్ణ మాట్లాడుతూ పూలేకి ఆనాటి సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదురైనప్పటికీ మొక్కవోని దీక్షతో శ్రామిక జీవుల పక్షాన నిలబడిన ధైర్యశాలి అన్నారు. డీన్ శివరామకృష్ణ మాట్లాడుతూ సమాజంలో సామాన్యులకు విద్య చేరు వైందంటే పూలే కృషి అన్నారు.

కార్యక్రమంలో ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, జాతీయ సేవా పథకం కో ఆర్డినేటర్ డా పెద్దింటి ముకుందరావు, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ గేదెల రవి, ప్రోగ్రాం ఆఫీసర్లు డా.వి.సింహాచలం, డా.జి.ఈశ్వరరావు, టి.అసిరి నాయుడు, ఆర్.పద్మావతి, డాక్టర్ రాకోటి శ్రీనివాసరావు, అధ్యాపకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే



**శ్రీకాకుళం, ఏప్రిల్ 11(వార్త):** అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి పూలే అని ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి కొనియాడారు. శుక్రవారం ఉదయం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సామాజిక సంఘ సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా నిలిచారన్నారు. పూలే దేశంలో బాలికల కోసం మొట్టమొదటిసారిగా ఒక పాఠశాల ప్రారంభించిన గొప్ప వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ శేషాద్రి, ఆర్ఐ కె.నర్సింగరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



**మందస, ఏప్రిల్ 11(వార్త):** మందస మండలం సొండిపూడి గ్రామం ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అధ్యక్షుడు కె.మోహనరావు మాట్లాడుతూ 19వ శతాబ్దంలో పేరొందిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అన్నారు. అయన ఆశయాలను యువతరం ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని చెప్పారు. ఈ ఉత్సవాన్ని వాడవాడలా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వై.తులసీదాస్, నగిరి కరుణాకర్, కొత్తపల్లి సాగర్, నగిరి విజయబాబు, యానాది వాసు, ఎన్.అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**మండల పరిషత్ కార్యాలయంలో...**

సంఘ సంస్కర్త, బహూజన బంధువు, మహిళా విద్యామార్గదర్శకుడు మహాత్మ జ్యోతిరావ్ పూలే కు ఎంపీడీఓ ఎన్.రమేష్ నాయుడు ఘననివాళిలు అర్పించారు. జ్యోతిబా 199వ జయంతి కార్యక్రమాన్ని మండల పరిషత్ సమావేశ మందిరం లో నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూలమాలు వేసి భారతావనికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికు, కులనిర్మూలనకు, స్త్రీ చైతన్యానికు సత్యశోధక్ సమాజ్ సంఘం ద్వారా రెండు శతాబ్దాల క్రితమే పోరుబాట పట్టిన గొప్ప దార్శనికుడు జ్యోతిబా అని అన్నారు. బహుజనలకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన జీవితం ప్రతిఒక్కరికి ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంపీడీఓ సూర్యనారాయణరెడ్డి, మండల పరిషత్ పరిపాలన అధికారి బి.ఋషేశ్వర రావు, మండల పంచాయతీ అధికారి జయప్రకాష్, ఏపీఓ హరికృష్ణ, ఎమ్ఆర్సి శ్రీనివాసరావు, కార్యదర్శులు సంఘం అధ్యక్షులు మోహనరావు, మండల పరిషత్ సిబ్బంది సురేష్, ధనలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ ప్రధాని మోడీ మానస పుత్రిక



**పలాస, ఏప్రిల్ 11(వార్త) :** స్వచ్ఛభారత్ ప్రధాని మోడీ మానస పుత్రికని రాష్ట్ర పదాధికారి పైడి వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం ఆయన పల్లెకుపోదాం కార్యక్రమాన్ని పలాస కాశీబుగ్గలోని రామకృష్ణ వివేకానంద ఆశ్రమంలో నిర్వహించారు. ఆ ప్రాంతంలో మొక్కలు నాటి, స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారు. సీనియర్ నాయకులు పైల రాజారత్నం నాయుడు, రామానంద స్వామి, కొర్రయి బాలకృష్ణ, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ యాదవ్ ఇంటికెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని సన్మానం చేశారు. పెంటిభద్ర ఎస్ టి గ్రామం లోగల యం పి యూ పి'స్కూల్ అంగన్ వాడి కేంద్రం దర్శించి విద్యార్థులకు పిల్లలకు పెట్టే భోజనం గురించి విద్యార్థులతో మాట్లాడటం, ఉపాధ్యాయులుతో సమావేశం నిర్వహించారు. కొసంగిపురం జంక్షన్ లో గల జీడి పరిశ్రమ లో రచ్చబండ కార్యక్రమం లో పాల్గొని మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ 11 సంవత్సరముల లో మన దేశం కోసం చేసిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు కోసం చర్చించడం జరిగింది. దివంగత నేత మహాత్ముడు శ్రీ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు, పైల రాజారత్నం నాయుడు, జిల్లా ప్రధనకార్యదర్శి పాలవలస వైకుంఠ రావు, జిల్లా ఉపాధ్యక్షులు కొర్రయి బాలకృష్ణ ,నియోజకవర్గం కన్వినర్ శ్రీ రామానంద స్వామి,టౌన్ అధ్యక్షులు పొట్నూర్ తారకేశ్వర రావు, కంచరాన భుజంగరావు, రూరల్ మండలం అధ్యక్షులు మామిడి ప్రసాద్, టౌన్ ప్రధాన కార్యదర్శి హనుమంతు రామారావు, టౌన్ ట్రజరర్ కొమటురి పాపారావు గారు, సెక్రెటరీ శ్యామ్ కుమార్, తమ్మినన మాధవరావు, మరడ మనోజ్ , బూర్జపేట హరికృష్ణ, లక్కోజు ధర్మారావు, పూజారి చెల్లయ్య, సంపతిరావు నాగేశ్వర రావు, గొంటి అప్పారావు, కొంచాడ దిల్లేశ్వర రావు, ధర్మా రావు, పూతిక ధర్మారావు,బెవర షణ్ముఖ రావు, మొదలగు వారు పాల్గొన్నారు.



## గ్రావెల్ తవ్వకాలను నిలిపేయండి

**పలాస, ఏప్రిల్ 11(వార్త):** సూదికొండ ప్రాంతంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక పలాస ఆర్డీవో గ్రంధి వెంకటేష్‌కి వినతి పత్రం అందజేశారు. అందజేసిన వారిలో పలాస-కాశీబుగ్గ వైస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు శిష్టు.గోపీ, వైస్సార్సీపీ పలాస నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు అంబటి.ఆనందరావుల ఆధ్వ ర్యంలో సూదికొండ యువజనసంఘం ప్రతినిధుల వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపాన శ్రీరాములు, సీపాన అఖిల్, బగాది సింహాచలం, సీపాన లోకేష్, కొనారి ఆది, మల్ల దిలీప్, జోగి పవన్, దుమ్ము రాజు, పినమిటి యర్రంనా యుడు, కూన చిన్న, పొన్నాన చిన్నారావు, దుర్గారావు, ఎన్.బాబూరావు, ఎం.సింహా చలం, ఎం అసిరయ్య, బి తరకేశ్వరావు మొదలగువారు పాల్గొన్నారు.

## కచేరి విద్య దేశవ్యాప్తంగా వ్యాప్తి చెందాలి



**పలాస, ఏప్రిల్ 11(వార్త):** కచేరి విద్య దేశవ్యాప్తంగా వ్యాప్తి చెందాలని ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ బాబురావు, పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబులు అన్నారు.లల సంగీతంలో జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తెచ్చిన భారత కళా రత్న, భారత గౌరవ రత్న, మృదంగం శారదా బిరుద అంకితుడైన డాక్టర్ బొంతలకోటి వరప్రసాద్ కు దత్తాడి శ్రీ వైష్ణవ సేవా సంఘం ఆధ్వర్యంలో నిగమాగామా బిరుదును ప్రధానం చేసి, ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిలుగా పలాస కాశీబుగ్గ మున్సిపల్ వైర్మన్ బల్ల గిరిబాబు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ పజ్జ బాబురావు, జంట పట్టణాల ప్రముఖ వైద్యులు డాక్టర్ దంతం భీమారావు, లోడగల కామేష్ విచ్చేశారు. భారత కళారత్న, భారత గౌరవరత్న మృదంగ విశారద అనే బిరుదాంకితులైన డాక్టర్ బొంతలకోట వరప్రసాద్ కు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా 2025 ఉగాది పురస్కారం అందుకున్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన సంగీతంలో మృదంగం వాయిద్య కారుడైన డాక్టర్ బొంతలకోటి వరప్రసాద్ కు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల పాత అగ్రిగోల్డ్ ఆఫీస్ అయిన బంకేశ్వరి శుభం ఫంక్షన్ హాల్ లో రామానంద స్వామి ఆధ్వర్యంలో చాత్తాడి వైష్ణవ సేవా సంఘం వారు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమానికి వారితోపాటు సంఘ సభ్యులు కుసుంపురం మాజీ సర్పంచ్ బత్తుల కృష్ణారావు, కే గోవిందరాజులు, ఎస్ పి మోహన్ రావు, ఎస్పి త్రినాధరావు, టి గణేష్, జై లవకుశ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుని మృతి

**మెళియాపుట్టి, ఏప్రిల్ 11(వార్త):** మెళియాపుట్టి మండలంలో చాపర గ్రామానికి చెందిన వృద్ధుడు కిక్కర అప్పలస్వామి(70) మర్రిపాడు సి గ్రామ పరిసర ప్రాంతాల్లోనున్న తోటలో శుక్రవారం మృతి చెంది ఉన్నాడు. యాదవ కులానికి చెందిన కిక్కర అప్పలస్వామి మూడు రోజుల క్రితం నుంచి కనిపించడం లేదని పలువురు తెలియజేస్తూనే శుక్రవారం నాడు ఉలాసపేట గ్రామ సమీపములో మృతి చెంది ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. మృతునికి భార్య కొన్నేళ్ళ క్రిందట మృతిచెందగా, కుమారుడు కృష్ణమూర్తి హైదరాబాదులో నివాసం ఉంటున్నాడని పలువురు ద్వారా తెలుస్తుంది. మూడు రోజులగా కనిపించకుండాపోయిన అప్పలస్వామి, శుక్రవారం నాడు మృతదేహం కనిపించడంతో మృతుని శరీరంపై ఉన్న గాయాలబట్టి వడదెబ్బ తగిలి? మృతి చెంది ఉంటాడని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ సంఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాతపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546